
HCG


Regd.No. TAB 222
FILM NAGAR CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED
FILM NAGAR, HYDERABAD-500096 | Email: fnchs.ltd@gmail.com
FILM NAGAR
HCG


PERATIVE HOUSING SOCIETY LIMITED
YDERABAD-500096




HCG
TG 08 J 3130


HCG


HCG




HOG

ఆంధ్రజ్యోతి

సైబర్ నేరాలపై సినీ నటుల అవగాహన

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23(ఆంధ్ర జ్యోతి): సైబర్ క్రైమ్ బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోందని సినీ నిర్మాత బెక్కం వేణుగోపాల్ అన్నారు. సైబర్ నేరాలపై అవ గాహన కలిగించేందుకు 'సైబర్ దొంగలు న్నారు తస్మాత్ జాగ్రత్త' అనే నినాదంతో తకిట తదిమి తందాన చిత్ర యూనిట్ ఆది వారం ఫిలింనగర్ నుంచి జగన్నాథస్వామి దేవాలయం, కేబీఆర్ పార్కు వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించింది. జెండా ఊపి కార్యక్ర మాన్ని ప్రారంభించిన వేణుగోపాల్ మాట్లా డుతూ.. సాంకేతిక పరిజ్ఞానం ఎంతలా పెరు గుతుందో అదే స్థాయిలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయన్నారు. సైబర్ మోసగాళ్ల బారిన పడిన వారు ఆర్థికంగా కోలుకోలేని స్థితికి వెళ్లిపో తున్నారన్నారు. పోలీసు అధికారుల సూచనలను తప్పకుండా పాటించా లని ఆయన సూచిం చారు. ర్యాలీలో సినీ దర్శ కుడు చంద్ర మహేశ్, నటుడు రాంకీ, ఫెటాప్సీ చైర్మన్ హరి గోవింద ప్రసాద్, హెచ్‌సీజీ అధ్య క్షుడు రవీంద్ర, చిత్ర నిర్మాత చందన్ కుమార్ కొప్పుల, నటులు గణ ఆదిత్య, హీరోయిన్ ప్రియ, దర్శకుడు రాజ్ లోహిత్ పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సినీ నటులు

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
మన తెలుగు దినపత్రిక

సైబర్ క్రైమ్ పతి వ్యక్తికీ హానికరం



● ప్రముఖ చిత్ర నిర్మాత బెక్కం వేణుగోపాల్

నవతెలంగాణ-బంజారాహిల్స్

'సైబర్ దొంగలున్నారు..తస్మాత్ జాగ్రత్త' నినాదంతో 'తకిట తదిమి తందాన' చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన మెగా సైకిల్ ర్యాలీ ఆదివారం ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ దగ్గర ప్రారంభమైంది. జూబ్లీహిల్స్ అపోలో నుంచి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 పూరి జగన్నాథ్ టెంపుల్, కేబీఆర్ పార్క్ మీదుగా సుమారు 150 మంది సైక్లిస్టులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ క్రైం అనేది ప్రపంచంలోని ప్రతి వ్యక్తికీ అత్యంత హానికరం కానుందని ప్రముఖ చిత్ర నిర్మాత బెక్కం వేణుగోపాల్ పేర్కొన్నారు. సైబర్ క్రైం ఆన్‌లైన్ పేమెంట్ యాప్స్ ఈజీగా లోన్స్ అందిస్తూ, సగటు వ్యక్తిని అప్పుల ఊబిలోకి లాగి, ఆ తర్వాత అప్పు వసూలు పేరుతో అప్పు తీసుకున్న వ్యక్తి నుంచి అసలు కన్నా కొన్ని రెట్లు అధికంగా వడ్డీని వసూలు చేస్తూ, మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్న లోన్ యాప్‌లకు వ్యతిరేకంగా 'తకిట తదిమి తందాన' చిత్రాన్ని నిర్మించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. సైబర్ క్రైం అత్యంత ప్రమాద కారిణి కానుందని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా ఉంటూ, ప్రభుత్వం, బ్యాంకులు పోలీసు అధికారులు అందిస్తున్న సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. సందేశాన్ని వినోదాత్మకంగా చూయిస్తూ ప్రజలకు మేల్కొలుపుగా తకిట తదిమి తందాన చిత్రాన్ని నిర్మించడం సమాజసేవలో భాగమేనని, ఈ చిత్రాన్ని ప్రజలు ఘన విజయం చేయాలని దర్శకులు చంద్ర మహేష్ విజ్ఞప్తి చేశారు. పేమెంట్ యాప్ వల్ల జరుగుతున్న నష్టం అప్పు తీసుకున్న వ్యక్తులు పడుతున్న అవస్థలపై నిర్మించిన తకిట తదిమి తందాన చిత్రం ఈ నెల 27న థియేటర్లలో విడుదల కానుందనీ, ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని యువ హీరో రాంకీ కోరారు. హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ర్యాలీలో ఫెటాప్సీ చైర్మెన్ హరి గోవింద ప్రసాద్, హెచ్‌సీజీ అధ్యక్షుడు రవీంద్ర, చిత్ర నిర్మాత చందన్ కుమార్ కొప్పుల, హీరో గణ ఆదిత్య, హీరోయిన్ ప్రియ, దర్శకులు రాజ్ లోహిత్, సినెటేరియా అధినేత వెంకట్ బులెమోని తదితరులు పాల్గొన్నారు.

Date: 24/02/2025, Edition: HYDERABAD, Page: 2
Source : https://epaper.navatelangana.com/

నమస్తే తెలంగాణ

సైబర్ దొంగలున్నారు..తస్మాత్ జాగ్రత్త

బంజారాహిల్స్: సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం ఫిలిం చాంబర్ నుంచి కేబీఆర్ పార్కు దాకా 'సైబర్ దొంగలున్నారు.. తస్మాత్ జాగ్రత్త' పేరుతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. త్వరలో విడుదల కానున్న 'తకిట తదిమి తందాన' చిత్ర యూనిట్, హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని సినీ నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు చంద్రమహేశ్, హీరో రాంకీతో పాటు ఫెటాఫ్సీ చైర్మన్ హరిగోవింద ప్రసాద్ ప్రారంభించారు. ర్యాలీలో భాగంగా సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఫిలిం చాంబర్, అపోలో చౌరస్తా, జగన్నాథ స్వామి ఆలయం, కేబీఆర్ పార్కు మీదుగా సైకిల్ ర్యాలీ కొనసాగింది.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న సినీ నిర్మాతలు, దర్శకులు వేణుగోపాల్,చంద్రమహేశ్

సాక్షి



సైబర్ క్రైమ్.. సైకిల్ ర్యాలీ

బంజారాహిల్స్: రాబోయే రోజుల్లో సైబర్ క్రైమ్ ప్రమాదకరంగా మారనుందని ప్రముఖ చిత్ర నిర్మాత బెక్కం వేణుగోపాల్ అన్నారు. 'సైబర్ దొంగలు ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త'నినాదంతో 'తకిట తధిమి తందానా'చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన మెగా సైకిల్ ర్యాలీ ఆదివారం ఫిలించాంబర్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా 150మంది సైక్లిస్ట్‌లతో నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ పేమెంట్ యాప్స్ ఈజీగా లోన్స్ అందిస్తూ సగటు వ్యక్తులను అప్పుల ఊబిలోకి లాగుతున్నాయని అన్నారు. ఆ తర్వాత అప్పు వసూళ్ల పేరుతో అప్పు తీసుకున్న వ్యక్తి నుంచి అసలు కంటే కొన్ని రెట్లు అధికంగా వసూలు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని అన్నారు. లోన్‌యాప్‌లకు వ్యతిరేకంగా ప్రజలను మేల్కొల్పేందుకు తకిట తధిమి తందానా చిత్రాన్ని నిర్మించడం అభినందనీయమని అన్నారు. హైదరాబాద్ సైక్లింగ్



గ్రూప్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ర్యాలీలో సినీ దర్శకులు చంద్రమహేష్, హీరో రామ్‌కీ, పెటాఫ్లీ చైర్మన్ హరిగోవింద ప్రసాద్, రవీంద్ర, చందన్‌కుమార్ కొప్పుల, హీరో గణ ఆదిత్య, హీరోయిన్ ప్రియ, దర్శకులు రాజ్ లోహిత్ తదితరులు పాల్గొన్నారు. సందేశాన్ని వినోదాత్మకంగా చూపిస్తూ ప్రజలకు మేల్కొలుపుగా ఈ చిత్రాన్ని నిర్మించడం సమాజ సేవలో భాగమేనని దర్శకుడు తెలిపారు.